# 1. మొదటి ప్రపంచ యుద్ధం

ఐ.ఎల్.ఎన్.చంద్రశేఖర్ రావు

చరిత్రఅధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల

రాజంపేట, కడప జిల్లా.

# మొదటి ప్రపంచ యుద్ధం (1914–18)

- 1914 లో ఐరోపాలో ప్రారంభమైన యుద్ధం ప్రపంచ యుద్ధంగా పరిణామం.
- లెక్కలేనంతగా ఆస్తినష్టం, ప్రాణనష్టం కలిగించింది.
- ప్రపంచ చరిత్ర గతిలో నూతన పరిణామాలకు నాంది.

## 1. కారణాలు:

ఐరోపా దేశాలసైనిక విధానం-రహస్య కూటములు

1. త్రిరాజ్యసంధి-జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ (1882)
2. త్రైపాక్షిక కుటమి-ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా (1905)

## 2. జాతీయ భావం:



- నెపోలియన్ వల్ల ప్రారంభం
- జర్మనీ, ఇటలీ ఏకీకరణ తర్వాత అధికం
- బాల్కన్‌లలో ప్రారంభం
- బోస్నియా, హెర్జిగోవినాలను ఆస్ట్రియా ఆక్రమణ
- సెర్బియా వ్యతిరేకం
- ఆల్సేస్, లోరైన్‌ల కోసం ఫ్రాన్స్ ప్రయత్నం

పత్రికలు అధికం చేశాయి.

## 3. సామ్రాజ్యతత్త్వం–ఆర్థిక స్పర్థ:

- 19వ॥శ॥ పారిశ్రామిక విప్లవం
- ముడిపదార్థాలు, మార్కెట్‌ల కోసం పోటి
- ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లతో జర్మనీపోటి

## 4. అంతర్జాతీయ సాధనాలు లేకపోవడం:

- 1898-రష్యా చక్రవర్తి-హేగ్‌లో సమావేశం ఏర్పాటు

1. అంతర్జాతీయట్రిబ్యునల్ ఏర్పాటు
2. సమస్యలను శాంతియుతంగా పరిష్కారానికి నిర్ణయం

- 1907 లో తిరిగి సమావేశం
- అమలులోకి రాలేదు.



## 5. యుద్ధం ఒక ఆదర్శంగా భావించిన జర్మన్‌లు:

– “యుద్ధం అవసరం, యుద్ధం వల్లనే సమస్యలు పరిష్కారం అవుతాయి”– రెండవ విలియం.

– “యుద్ధం ప్రష్యాదేశంలో ఒక జాతీయ పరిశ్రమ” – మిరాబు

## 6. తక్షణ కారణం:

- 1908 బోస్నియా, హెర్జిగోవినాలను ఆస్ట్రియా ఆక్రమణ.
- వాటిని ఆశించిన సెర్బియా వ్యతిరేకం
- రహస్య సంఘాలు–హింసాకాండ
- ఆస్ట్రియాయువరాజు ఫెర్డినాండ్–బోస్నియాలో పర్యటన – –సరాజీవో సందర్శన



- 1914 జూన్ 28న
  రహస్య సంఘ సభ్యుడిచే హత్య
- 1914 జూలై 23న ఆస్ట్రియా సెర్బియాకు హెచ్చరిక
- చర్చ జరగాలని సెర్బియా ప్రకటన
- 1914 ఆగస్ట్ 1న ఆష్ట్రియా సెర్బియాపై యుద్ధ ప్రకటన
- సెర్బియాకు రష్యా సహాయం

- ఆస్ట్రియాకు మద్దతుగా జర్మనీ
- రష్యాకు మద్దతుగా ఫ్రాన్స్
- ఇంగ్లాండ్ శాంతియుత పరిష్కారానికి ప్రయత్నాలు
- తటస్థ ప్రాంతం బెల్జియంపై జర్మనీ దాడి
- ఇంగ్లాండ్ యుద్ధంలో ప్రవేశం
- ప్రపంచయుద్ధంగా పరిణామం

## యుద్ధం (1914–18):

రెండు దశలు

## మొదటిదశ (1914–17):

- జర్మనీ తూర్పున రష్యాతో–పడమర ఫ్రాన్స్‌తో పోరాటం
- పారిస్ ఆక్రమణకు జర్మనీ విఫలయత్నం
- 1916లో టానన్ బర్గ్ యుద్ధంలో రష్యా ఓటమి

- టర్కి జర్మనీ కూటమిలో ప్రవేశం
- ఇంగ్లాండ్ దాడి మెసపటోమియా, పాలస్తీన, సైప్రస్, ఈజిప్ట్‌ల స్వాధీనం
- ఆడ్రియాటిక్ తీరాన్ని ఆశించిన ఇటలీ
- జర్మనీ కూటమి నుంచి వైదొలగి ఇంగ్లాండ్ కూటమిలో ప్రవేశం
- రష్యాలో విప్లవం-1917లో జర్మనీతో బ్రెస్ట్‌లిటావస్క్‌సంధి యుద్ధనవిరమణ

- జర్మనీ విజృంభణ
- జర్మనీ సాయుథనౌక ఎమ్డన్ ఇంగ్లాండ్ నౌకలపైదాడి–తీవ్రమైననష్టం
- “లూసిడేనియా” ఇంగ్లాండ్ నౌక జర్మన్‌ల చేత ముంచివేత–అమెరికన్లమృతి
- అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రవేశం

## రెండవ దశ (1917-18):

- "ప్రజాస్వామ్య పరిరక్షణకు యుద్ధంలో చేరుతున్నాను" -ఉడ్రోవిల్సన్, అమెరికా అధ్యక్షుడు



- మిత్రరాజ్యాల బలం పెరిగింది
- వెర్డన్, సోమ్‌నదీ యుద్ధంలో జర్మనీ ఓటమి
- ఆస్ట్రియా, టర్కీ, బల్గేరియాలు ఓటమి-లొంగుబాటు

–జర్మనీలో సైనిక సంక్షోభం

–చక్రవర్తి హాలెండుకు పలాయనం

– 1918 నవంబర్ 11న

జర్మనీ, యుద్ధ విరమణ

– మొదటి ప్రపంచయుద్ధం

ముగిసింది.



## యుద్ధ స్వరూపం:

- ప్రపంచ చరిత్రలో నూతన శకానికి నాంది
- నూతన ఆయుధాలు, విషవాయువులు, మర ఫిరంగులు విమానాలు ఉపయోగం.
- గోతులు త్రవ్వటం, మందు పాత్రలు ఏర్పరచడం, సముద్రాల్లో జలాంతర్గముల ఉపయోగం

## యుద్ధ స్వరూపం:

- సైనిక, సామాన్య జన వివక్షత లేకుండా బాంబులు
- అపారమైన ధన, జననష్టం
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రప్రభావం

## మిత్రరాజ్యాల విజయానికి కారణాలు:

1. ఇంగ్లాండ్ నౌకాధిపత్యం, ఆర్థిక ఔన్నత్యం
2. ఇంగ్లాండ్ అధినివేశ రాజ్యాల సహాయం
3. అమెరికా చేరిక
4. ఇటలీ మిత్రరాజ్యాల్లో చేరిక
5. 1917 లో రష్యావిప్లవం-విప్లవ భావాలు జర్మనీలో వ్యాప్తి-చక్రవర్తి పరిపాలనా ప్రతిష్ట సడలిపోవడం
6. ఏకైక నాయకత్వం

ఈ విధంగా అనేక కారణాల వల్ల ఐరోపాలో ప్రారంభమై ప్రపంచ యుద్ధంగా మారిన మొదటి ప్రపంచ యుద్ధం తీవ్రమైన నష్టానికి కారణం కావడంతోపాటు ప్రపంచ చరిత్ర గతిని మార్చివేసింది.